
ఆంధ్రజ్యోతి ***
ANDHRAJYOTHY
నల్లగొండ
5
గురువారం 25 ఏప్రిల్ 2024



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.140	203	231
సూర్యాపేట	రూ.135	200	230
నల్లగొండ	రూ.140	204	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 41.5 । కనిష్ఠం 24.4

జగన్‌తో కేసీఆర్ కుమ్మక్కై

జిల్లాను నాశనం చేశారు

» మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి » బీఆర్ఎస్, బీజేపీకి డిపాజిట్లు రావు : మంత్రి ఉత్తమ్

» అట్టహాసంగా రఘువీర్‌రెడ్డి నామినేషన్ దాఖలు » జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ



నల్లగొండలో రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, ఏప్రిల్ 24: ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌తో మాజీ సీఎం కేసీఆర్ కుమ్మక్కై జిల్లాను ఎడారిగా మార్చి నాశనం చేశారని రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్‌రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో వీటీ కాలనీ నుంచి గడియారం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, కేవలం కమిషన్ల కోసమే కాళేశ్వరం కట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో శ్రీశైలం ప్రాజెక్టుతో పాటు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎంతో నాణ్యతతో నిర్మించారని, అదేకాళేశ్వరం ప్రాజెక్టు ఎంత లోపభూయిష్టంగా ఉందో ప్రతీ ఒక్కరికి తెలుసన్నారు. కేసీఆర్ పాలనలో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎండిపోయిందన్నారు. నీళ్ల ప్లాంటుతో జీవనం సాగించిన మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డి వేల కోట్లకు ఎలా ఎదిగారని ప్రశ్నించారు. మద్యం అక్రమ రవాణా చేసిన కేసులో జగదీ‌ష్‌రెడ్డిపై మిర్యాలగూడలో కేసులు ఉన్నాయన్నారు. రఘువీర్‌రెడ్డికి దేశంలో ఏ నియోజకవర్గంలో రాని భారీ మెజార్టీని కట్టబెట్టాలని, ప్రధాని మోదీ కంటే అత్యధిక మెజార్టీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ ఆట మాటున లిక్కర్ మాఫియా నడిపిన కవిత ప్రస్తుతం జైల్లో ఉందన్నారు. ఆమె కడిగిన ముత్యంలా బయటకు వస్తారని కేసీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ ఉప్మా తిని దొంగ దీక్ష చేశాడని, తాను తెలంగాణ కోసం దీక్ష చేసి మంత్రి పదవిని వదిలిపెట్టానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు.

బీఆర్ఎస్, బీజేపీకి డిపాజిట్లు రావు : మంత్రి ఉత్తమ్



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఉత్తమ్

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీకి ఈ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తనతోపాటు మంత్రి వెంకట్‌రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర రహదారులు, రైల్వే లైన్ల కోసం పార్లమెంటులో ఎంతో కృషి చేశామన్నారు. తమలాగే రఘువీర్ రెడ్డి కూడా ఎంపీగా గెలిచి నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాడని, ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీకి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. రాష్ట్రానికి, జిల్లాకు పదేళ్ల పాలనలో మోదీ అన్యాయం చేశారన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ గురించి మాట్లాడడం వృథా అని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీ ఉండదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వచ్చే సీట్లు సున్నా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఎస్ఎల్‌బీసీ టన్నెల్, డిండి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తామన్నారు. బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పూర్తి చేసి 60వేల ఎకరాలకు సాగు నీరు ఇస్తామన్నారు. ధాన్యం కొనుగోలును పెద్ద ఎత్తున చేపడుతున్నామని, రైతులకు పూర్తి మద్దతు ధర చెల్లిస్తున్నామన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి ఉత్తమ్, బాలునాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, వామపక్ష నేతలు జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు లక్ష్మి, చాడ వెంకట్‌రెడ్డి, నెల్లికంటి సత్యం, ఆదిరెడ్డి పాల్గొన్నారు.



మిర్యాలగూడ రోడ్‌షోలో మాట్లాడుతున్న కేసీఆర్

కాంగ్రెస్ రాగానే

కరెంట్ బంద్ అయింది

» రుణమాఫీపై ప్రభుత్వం కల్లిబొల్లి కబుర్లు
» పదేళ్లలో 18 పంటలకు నీళ్లిచ్చాం
» కృష్ణా నీళ్లపై బోర్డుకు కాంగ్రెస్ అధికారం ఇచ్చింది
» బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 24: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కట్‌కా బంద్‌జేసినట్టు కరెంటు మాయమైందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బుధవారం పట్టణంలో హనుమాన్‌పేట ఫ్లైఓవర్ నుంచి రాజీవ్‌చౌక్ వరకు రోడ్ షో నిర్వహించారు. రాజీవ్‌చౌక్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 1956 నుంచి తెలంగాణకు శత్రువు కాంగ్రెసే అని అన్నారు. ఏపీలో విలీనం చేసి మనల్ని ఇబ్బందులకు గురిచేస్తే నిధులు, నీళ్లు, కరెంటు కోసం 58 ఏళ్లు పోరాడాల్సి వచ్చిందన్నారు. తిరిగి 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టిందన్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని జిల్లా మంత్రి పేర్కొనడాన్ని అందరం చూశామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 18పంటలకు కృష్ణానది నుంచి నీరిచ్చామన్నారు.సాగర్‌లో నీళ్లు ఉన్నా పంటలకు ఇవ్వలేని దద్దమ్మ మంత్రులు ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగించారని విమర్శించారు. రాష్ట్రంలో మిగులు కరెంట్ ఉండగా, ఆగం చేసి ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. మిషన్ భగీరథ ద్వారా అర్బన్ ఏరియాల్లో, మునిసిపాలిటీల్లో ఒక్క రూపాయికే నల్లా కలెక్షన్‌లు ఇచ్చి తాము తాగునీటి ఇబ్బందులు తొలగించామన్నారు. దాన్ని కూడా ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు నడపలేకపోతోందో అర్థం కావడం లేదన్నారు. కేసీఆర్ దిగిన నాలుగైదు నెలల్లోనే ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టారని అన్నారు. పాలన చేతగాక కేవలం కేసీఆర్‌ను తిట్టడంతోనే పబ్బం గడుపుతున్నారని అన్నారు. రైతుబంధును 5 ఎకరాలకే పరిమితం చేస్తామని అంటున్నారని, రైతులకు ఇస్తే మీరి సొమ్ము ఏం పోతోందో అర్థం కావడం లేదన్నారు. డిసెంబరు 9న 12గంటల వరకు రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు చేయలేదన్నారు. రూ.4వేల నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి మాటమార్చారన్నారు. మహిళలకు రూ. 2,500 ఆర్థిక చేయూత అమలు కాలేదన్నారు. కళ్యాణలక్ష్మి పథకంలో లక్ష రూపాయలకు తోడు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇనుము కూడా ఇవ్వడం లేదన్నారు. 20 రోజులైనా ఐకేపీ కేంద్రాల్లోని ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు.తమ ప్రభుత్వ హయాంలో కేంద్రంలో మోదీ ధాన్యాన్ని కొనుగోలుచేసేది లేదని మొండికేస్తే ఢిల్లీలో ధర్నాచేసి మెడలు వంచి కొనిపించామన్నారు.



పోరాటం కొత్త కాదు

పార్లమెంట్ ఎన్నికల తరువాత కేసీఆర్‌ను జైలుకు పంపుతామని, పేగులు మెడలో వేసుకుంటమని, గుళ్లతో గోళీలు ఆడుకుంటామని సీఎం హోదాలో అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని అన్నారు. కేసీఆర్‌కు పోరాటం కొత్తకాదన్నారు. చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల్ని గెలిపిస్తే హామీల అమలు కోసం భూమి, ఆకాశాన్ని ఏకం చేసి పోరాడతానని అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి నల్లగొండ ఎంపీగా కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పంచాయితీ మొదలైందని, మీరు బలం ఇస్తే పంచాయితీ పెద్దగా ఉండి కాంగ్రెస్ మెడలు వంచి సమస్యలను పరిష్కారం అయ్యేలా చూస్తానని అన్నారు.

అంబేద్కర్‌ను అవమానించారు

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ దయవల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కేసీఆర్ అన్నారు. ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ ఏర్పాటైందని, ఆ మహనీయుడి 125 అడుగుల విగ్రహాన్ని రాజధాని నడిబొడ్డులో ఏర్పాటుచేస్తే కేసీఆర్ ఆనవాళ్లు కానరావద్దనే తలంపుతో అంబేడ్కర్ జయంతి రోజున సీఎం అక్కడకు వెళ్లకపోగా, గేటుకు తాళం వేయించారని విమర్శించారు. మిర్యాలగూడ ప్రజలు చూపిన అపూర్వ ఆదరణ, ప్రేమను జన్మలో మరువలేనని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో సాగర్ నీళ్ల కోసం కోదాడ-హాలియా పాదయాత్రలో భాగంగా మిర్యాలగూడ వచ్చినప్పుడు ఇదే రీతిలో స్వాగతం పలికారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బి.లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, భూపాల్‌రెడ్డి, కిశోర్, రవీంద్రకుమార్, భగత్, విజయసింహారెడ్డి, నాయకులు నల్లమోతు సిద్దార్థ, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

30ఏళ్ల మూసీ నీటి నుంచి పేట ప్రజలకు విముక్తి

(ఆంధ్రజ్యోతి, సూర్యాపేట): 30 ఏళ్ల మూసీ మురికి నీటి నుంచి పేట ప్రజలకు విముక్తి కల్పించి స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీటిని అందించామని కేసీఆర్ అన్నారు. బుధవారం రాత్రి సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు బీళ్లుగా ఉన్న సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని వ్యవసాయ భూములకు కాళేశ్వరం ద్వారా నీటిని అందించి సస్యశ్యామలం చేశామన్నారు. అనేక చెరువులు, కుంటలను కాళేశ్వరం జలాలతో నింపామని, గతంలో అవన్నీ ఎండిపోయి ఉండేవన్నారు. సూర్యాపేట పోరాటాల ఖిల్లా అని, జగదీ‌ష్‌రెడ్డి నాయకత్వంలో సూర్యాపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. మెడికల్ కళాశాలను ఏర్పాటుచేశామని, ఒకప్పుడు కంపచెట్లతో నిండిన సద్దుల చెర్వును సుందరంగా తీర్చిదిద్దడంతో నేడు చూడ ముచ్చటగా ఉందన్నారు. జిల్లాలో ఉన్న రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిద్రావస్థలో ఉన్నారని, టెయిల్‌పాండ్ నుంచి అక్రమంగా ఐదు టీఎంసీల నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తాము 1,100 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు విద్య నందించామన్నారు. కానీ నేడు గురుకుల పాఠశాలల్లో సరైన ఆహారం లేక, కలుషిత ఆహారం తినడంతో ఎంతో మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో పాటు కొందరు మృతి చెందారన్నారు. ప్రజలను బాధపెడితే ఊరుకునేది లేదని, ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ ఎంత వరకు అయినా తెగిస్తానని స్పష్టం చేశారు. కేసీఆర్ రోడ్‌షోకు తాళ్లగడ్డ నుంచి ప్రధాన పోస్టాఫీస్ వరకు బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పూలు చల్లి, బాణాసంచాలు కాల్చారు. సీఎం కేసీఆర్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. కేసీఆర్ ప్రసంగించే సమయంలో మైక్ మొరాయించడంతో ఈ మైక్ మనోడు పెట్టిందేనా అంటూ తన సహజమైన రీతిలో సెటైర్ వేశారు.

నేడు భువనగిరిలో కేసీఆర్ రోడ్‌షో

యాదాద్రి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్‌షో గురువారం భువనగిరిలో సాగనుంది. ఆయన గురువారం మధ్యాహ్నం సూర్యాపేట నుంచి బయలుదేరి కేతేపల్లి, నకిరేకల్ బైపాస్, నార్కట్‌పల్లి బైపాస్ రోడ్డు, చిట్యాల చౌరస్తా, రామన్నపేట, వలిగొండ మీదుగా భువనగిరికి సాయంత్రం 5గంటలకు చేరుకుంటారు. రోడ్‌షో అనంతరం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేసేందుకు పార్టీ నేతలు కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రోడ్‌షో ఏర్పాట్లను బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

క్షేత్రస్థాయికి కాంగ్రెస్

నేటి నుంచి నిత్యం మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రచారం



యాదాద్రి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలకు మరో మూడు వారాల గడువు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. కాంగ్రెస్ ఈ నెల 25నుంచి క్షేత్రస్థాయిలోకి వెళ్లేందుకు సన్నాహాలు చేసింది. నిత్యం మూడు నియోజకవర్గాల్లో పర్యటించి, స్థానిక ఓటర్లను కలిసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. గ్రామీణ, పట్టణప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కూలీలు, వివిధ వృత్తులు చేసుకుంటున్న ప్రజలకు చేరువయ్యేలా ప్రయత్నిస్తోంది. అన్ని మండలాల్లోనూ కులసంఘాలతో సమావేశాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. 15రోజుల పాటు క్షేత్రస్థాయిల్లోనే రోడ్‌షోలో, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్‌ను రూపొందించారు. మొదటిరోజు నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు, నియోజకవర్గాల్లో పర్యటించేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ ప్రచార కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రచారంలో పాల్గొంటారు. నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాల నగరం నుంచి ఉదయం 10గంటలకు రోడ్‌షో కార్యక్రమం ఉంటుంది. నాలుగు గంటలకు తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కురు మునిసిపాలిటీలో, నార్కట్‌పల్లి రోడ్‌నుంచి శ్రీకాంతాచారి చౌరస్తావరకు రోడ్‌షో... ఏడు గంటలకు ఆలేరు మునిసిపాలిటీ రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జీ వద్ద కార్నర్ మీటింగ్ ఏర్పాటుచేశారు. 26న ఉదయం 10నుంచి ఒంటిగంట వరకు భువనగిరి నియోజకవర్గం భూదాన్‌పోచంపల్లిలో, సాయంత్రం 4నుంచి 7గంటల వరకు రోడ్ షోలు, మునుగోడు నియోజకవర్గం మునుగోడులో రాత్రి 7నుంచి10గంటల వరకు కార్నర్ మీటింగ్ ఉంటుంది. ఈ నెల 27న ఆలేరు నియోజవకర్గం బొమ్మలరామారంలో, జనగామ నియోజకవర్గం జనగామలో రోడ్‌షోలు, తుంగతుర్తి నియోజకవర్గం తుంగతుర్తిలో రాత్రి 7గంటలకు కార్నర్ మీటింగ్ ఉంటుంది. ఇదే మాదిరిగా ఎన్నికల ప్రచారాన్ని అన్ని నియోజకవర్గాల్లోనూ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఇంటర్ ఫలితాల్లో

బాలికలదే పైచేయి



కోదాడ,నల్లగొండ, భువనగిరి అర్బన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలో బాలికలే పైచేయి సాధించారు. ఇంటర్ ఫలితాలను ప్రభుత్వం బుధవారం ప్రకటించగా, ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఉమ్మడి జిల్లా బాలికలు సత్తాచాటారు. జనరల్‌తోపాటు, ఒకేషనల్ విభాగాల్లో అమ్మాయిలు రాణించారు. నల్లగొండ జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో మొత్తం 11,550 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6,610 మంది ఉత్తీర్ణత (57.2శాతం) సాధించారు. ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 1,351మంది బాలురు పరీక్ష రాయగా 500మంది (37.01శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగంలో మొత్తం 11,474 మంది పరీక్షకు హాజరుకాగా, 7,854 మంది (68.45 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఒకేషన్‌లో 2,167 మంది పరీక్ష రాయగా, 1,335 మంది (61.61శాతం) ఉత్తీర్ణత సాధించారు. జనరల్ విభాగంలో గత ఏడాది ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 21వ స్థానంలో ఉన్న నల్లగొండ జిల్లా ఈ సారి ప్రథమ సంవత్సరంలో 14వ స్థానం,ద్వితీయ సంవత్సరంలో 10వస్థానంలో నిలిచింది.

● యాదాద్రి జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 4,561మంది పరీక్ష రాయగా, 2,328మంది (51.04శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో 1,549మంది పరీక్షకు హాజరుకాగా, 646 మంది (41.7శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 4,446మంది పరీక్షకు హాజరుకాగా, 2,785 మంది (62.64శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో 1,311మంది పరీక్షకు హాజరుకాగా, వారిలో 708మంది (54శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా 26వ స్థానంలో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లా 25వస్థానంలో నిలిచింది.

● సూర్యాపేట జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 6,637మంది పరీక్ష రాయగా, 3,280మంది (49.42శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో 1,654మంది పరీక్ష రాయగా, 660మంది (39.9శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 6,063మంది పరీక్ష రాయగా, 3,804మంది (62.74శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో 1,487మంది పరీక్షకు హాజరుకాగా, 794మంది (53.04శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో పేట జిల్లా రాష్ట్రస్థాయిలో 28వ స్థానంలో, ద్వితీయ సంవత్సరంలో 24వ స్థానంలో నిలిచింది.

ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో ఉత్తీర్ణత ఇలా..

జిల్లా	బాలురు	ఉత్తీర్ణత	శాతం	బాలికలు	ఉత్తీర్ణత	శాతం	మొత్తం	ఉత్తీర్ణత	శాతం
నల్లగొండ	5,319	2,539	47.73	6,236	4,071	65.28	11,555	6,610	57.79
సూర్యాపేట	3,096	1,244	40.18	4,290	2,497	58.21	6,637	3,280	49.42
యాదాద్రి	2,096	887	42.32	2,465	1,441	58.46	4,561	2,328	51.04

ఒకేషనల్ విభాగంలో ఉత్తీర్ణత ఇలా..

జిల్లా	బాలురు	ఉత్తీర్ణత	శాతం	బాలికలు	ఉత్తీర్ణత	శాతం	మొత్తం	ఉత్తీర్ణత	శాతం
నల్లగొండ	1,351	500	37.01	991	636	64.18	2,342	1,136	48.05
సూర్యాపేట	1,020	283	27.5	625	377	60.32	1,654	660	39.09
యాదాద్రి	788	198	25.13	761	448	58.87	1,549	646	41.07

ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో ఉత్తీర్ణత ఇలా..

జిల్లా	బాలురు	ఉత్తీర్ణత	శాతం	బాలికలు	ఉత్తీర్ణత	శాతం	మొత్తం	ఉత్తీర్ణత	శాతం
నల్లగొండ	5,390	3,337	61.91	6,084	4,517	74.24	11,474	7,854	68.45
సూర్యాపేట	2,667	1,441	54.03	3,396	2,363	69.58	6,063	3,804	62.74
యాదాద్రి	2,035	1,134	55.72	2,411	1,651	68.48	4,446	2,785	62.64

ఒకేషనల్ విభాగంలో ఉత్తీర్ణత ఇలా..

జిల్లా	బాలురు	ఉత్తీర్ణత	శాతం	బాలికలు	ఉత్తీర్ణత	శాతం	మొత్తం	ఉత్తీర్ణత	శాతం
నల్లగొండ	1,198	579	48.33	969	756	78.02	2,167	1,335	61.61
సూర్యాపేట	913	374	40.96	574	420	73.17	1,487	794	53.04
యాదాద్రి	679	237	34.09	632	471	74.53	1,311	708	54.00

ఎన్నికల విధులను సమర్థంగా నిర్వహించాలి

● అదనపు కలెక్టర్ పూర్ణచందర్

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 24: ఎన్నికలు సజావుగా జరిగేలా విధులను అధికారులు సమర్థంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ టీ.పూర్ణచందర్ అన్నారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన నియోజకవర్గస్థాయి తహసీల్దార్లు, సెక్టార్ అధికారులకు ఎన్నికల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఈవీఎంల పనితీరును వివరించారు. ఎన్నికల విధులను ఆషామాషీగా తీసుకోవద్దని సూచించారు. తమకు కేటాయించిన ఎన్నికల విధులు,బాధ్యతల గురించి అవగాహనతో ఉండి,ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూర్ణచందర్

ఆరో రోజు 42 నామినేషన్లు

» నల్లగొండ స్థానానికి 22 » భువనగిరికి 20 దాఖలు

నల్లగొండటౌన్, భువనగిరి అర్బన్, ఏప్రిల్ 24: నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఆరో రోజు బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు స్థానాలకు 42నామినేషన్లు దాఖలయ్యాయి. నల్లగొండ పార్లమెంట్ స్థానానికి 22 మంది అభ్యర్థులు, భువనగిరి స్థానానికి 20 మంది నామినేషన్లు దాఖలు చేశా రు. నల్లగొండ స్థానానికి బీఆర్ఎస్ తరఫున కంచర్ల కృష్ణారెడ్డి రెండు సెట్లు, బీజేపీ తరఫున నూకల నరసింహారెడ్డి రెండు సెట్లు, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి తరఫున ఆయన మద్దతుదారులు ఒకసెట్, కాంగ్రెస్ పార్టీ తరఫున కుందూరు రఘువీర్‌రెడ్డి మూడు సెట్లు, కుందూరు జానారెడ్డి రెండు సెట్లు, ధర్మసమాజ్ పార్టీ తరఫున తలారి రాంబాబు ఒక సెట్, బహుజన్ సమాజ్ పార్టీ తరఫున విరిగినేని అంజయ్య ఒక సెట్, తెలంగాణ సకల జనుల పార్టీ తరఫున నందిపాటి జానయ్య రెండు సెట్లు నామినేషన్లు, నేషనల్ పీపుల్స్ పార్టీ తరఫున చిలుక రామ్‌బాబు ఒక సెట్ నామినేషన్ అందజేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా శిరసాల శ్రీనయ్య, అఖిల్ సంపంగి, పాలకూరి రమాదేవి, పాలకూరి రవిగోలి సైదులు, పోతుల యాదగిరి, పోతుల ప్రార్థన, కుందారపు శ్రీకాంత్, గంగిరెడ్డి కోటిరెడ్డి, నూనె సురేష్, షేక్ ఉస్మాన్ బాబా, ధరావత్ మోతీలాల్, అంజనపల్లి రవిలు నామినేషన్లు దాఖలుచేశారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన నామినేషన్ పత్రాలను స్వీకరించారు.

● భువనగిరి పార్లమెంట్ స్థానానికి యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రమైన భువనగిరిలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి(కాంగ్రెస్), క్యామ మల్లేశ్(బీఆర్ఎస్), బట్టుపల్లి అనురాధ(సీపీఐ(ఎం), తరిగొప్పుల మహేందర్(సోషల్ జస్టిస్ ఆఫ్ ఇండియా పార్టీ), కొత్తోజు శ్రీనివాస్(నేషనల్ మహాసభ పార్టీ), పూస శ్రీనివాస్(టీఎస్ పునర్నిర్మాణ పార్టీ), నామిని భాస్కర్(ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ), మునుసూరి గణేష్(పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), మణిపాల్‌రెడ్డి(తెలంగాణ రిపబ్లిక్ పార్టీ), పులిగిల్ల బిక్షపతి(నేషనల్ నవక్రాంతి పార్టీ), పల్లెల మైసయ్య(స్వదేశీ కాంగ్రెస్ జాతీయ పార్టీ), కొంగరి లింగస్వామి(ధర్మసమాజ్ పార్టీ), నల్ల కరుణాకర్‌రెడ్డి(జైభారత్ నేషనల్ పార్టీ), స్వతంత్ర అభ్యర్థులుగా జంగ సుజాత, బొల్లారం బాలరాజు, ఈదుల వీరపాపయ్య, నక్కల నరేందర్, ఏమిరెడ్డి రవికిరణ్‌రెడ్డి, కన్నె రామరాజు, పోతుల యాదగిరి నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లను ఎన్నికల అధికారి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతు కే జెండగే స్వీకరించారు.

నామినేషన్ కౌంటర్ 6వ రోజు

నియోజకవర్గం	24న దాఖలు	గతంలో దాఖలు	మొత్తం
నల్లగొండ	22	33	55
భువనగిరి	20	42	62
మొత్తం	42	75	117

ట్రాన్స్‌ఫార్మర్లలోని ఆయిల్, కాపర్‌వైర్ చోరీ

త్రిపురారం, ఏప్రిల్ 24: పొలాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని ఆయిల్, కాపర్ చోరీ జరిగింది. రైతులు, విద్యుత్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం కాపువారిగూడెం శివారులో రాంనగర్ వద్ద రైతులు ఏర్పాటుచేసుకున్న రెండు ట్రాన్స్‌ఫార్మర్లలోని ఆయిల్‌ను, కాపర్ తీగను దొంగిలించారు. సుమారు 120 లీటర్ల ఆయిల్, 60 కిలోల రాగి చోరీకి గురైంది. రైతులు ఫిర్యాదుతో ఏఈ రవీందర్‌రెడ్డి ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు సమాచారం.

మఠంపల్లి మండలంలోనూ

మఠంపల్లి : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో ట్రాన్స్‌ఫార్మర్లే లక్ష్యంగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. 15 రోజుల్లో వివిధ ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి వాటిలోని ఆయిల్, రాగి తీగలను అపహరించినట్లు ట్రాన్స్ ఏఈ హరీష్‌రెడ్డి బుధవారం తెలిపారు. వాటి విలువ సుమారు రూ.1.50లక్షలు ఉంటుందన్నారు. రాత్రి వేళ్లలో గస్తీ పెంచి నిందితులను పట్టుకుని చర్యలు తీసుకోవాలని మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఏఈ తెలిపారు.

లక్ష్మీనృసింహుడికి స్వాతి నక్షత్ర పూజలు



అష్టోత్తర కలశపూజలో కొలువుదీరిన స్వామిఅమ్మవార్లు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 24: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం స్వాతి నక్షత్ర పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ముఖమండపంలో అష్టోత్తర శతఘటాభిషేకం, సాయంత్రం పల్లకీసేవ పర్వాలు పాంచరాత్రాగమ రీతిలో అర్చకులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపిన ఆచార్యులు స్వయంభువులను ఆస్థానపరంగా ఆరాధించి కవచమూర్తులను కొలిచారు. కల్యాణమండపంలో 108కలశాలను ఏర్పాటుచేసి ఆగమశాస్త్రరీతిలో హోమం నిర్వహించగా, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ అష్టోత్తర శతఘటాభిషేక పూజలు చేపట్టారు. అనంతరం లక్ష్మీనృసింహులను 108 సువర్ణపుష్పాలతో కొలిచారు. నిత్య కల్యాణోత్సవం, సువర్ణపుష్పార్చనలు, సాయంత్రం అలంకార వెండిజోడు సేవలు, స్వాతి నక్షత్రం సందర్భంగా పల్లకీసేవ, సహస్రనామార్చనలు నిర్వహించారు. ఆలయ అర్చక బృందం పూజలను చేపట్టగా అలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు గిరిప్రదక్షిణ చేసుకుని స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. పాతగుట్ట ఆలయంలో నిత్య కైంకర్యాలు వేదమంత్రాలు మంగళవాయిద్యాల నడుమ వైభవంగా జరిపారు. కొండపైన శివాలయంలో పర్వతవర్థిని సమేత రామలింగేశ్వరస్వామికి రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 28,71,062 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి ఆలయంలో కొబ్బరి కాయలు కొట్టే స్థలాన్ని ఆలయ అధికారులు మూసివేశారు. డ్రైనేజీ నుంచి వృథా నీరు బయటకు వెళ్లకుండా నిలిచిపోవడంతో మూసివేసినట్లు తెలుస్తోంది.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | అంజలి 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ - మూసాపేట్ 2.30pm | శార్వాణి 70ఎంఎం ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
HR PRODUCTIONS 8008191341

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 2.00,9.00
CONTACT NO: 9290524744

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.15am | ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.15pm
సినీ పోలిస్ - ఎర్రమంజిల్ 11.40am | ఏషియన్ సినిమాస్ - బాలానగర్ 1.10pm
ఎపిల్ ఏఎంబి - మలాపూర్ 1.50pm | ఏషియన్ సినిమాస్ - చందానగర్ 1.10pm
GANESH BHARI 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ - మూసాపేట్ 6.30pm | సత్యం - అమీర్‌పేట్ 1.35pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30am | AMB ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55am
సంధ్య 70ఎంఎం - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
ABHIMANA THEATRE THROUGH V.R.KOLLI 9849761038

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ 6.00,9.15
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.45pm | జీవీకే - మలగూడ 1.25pm | ఏషియన్ సినిమాస్ - బాలానగర్ 11.00am
SRIMANI ENTERTAINMENTS 9849703118

విజయవంతమైన 4వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15



RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR-INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | SATTVA NECKLACE MALL - KAVADIGUDA
Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
ASIAN: MUKTA A2 SENSATION CINEMAS - KHAIRATABAD | M CUBE MALL - ATTAPUR
AAA CINEMAS AMEERPET | METRO THEATRE BAHADURPURA

RE-RELEASE BLOCKBUSTER
FAST FILLING ALL OVER LOWEST TICKET RATES



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | సినీపోలిస్ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.15pm | జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,9.30
విజేతా సినిమాస్ - బైరమల్‌గూడ 3.15pm | ప్రశాంతి 35 - కాటెదాన్ 2.15,9.00 | పద్మావతి - కాచిగూడ 2.45,9.30 | సర్వశ్రీ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

విజయవంతమైన 2వ వారం



అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మేఘా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం

● పౌర సరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్



ఆలేరు మార్కెట్‌లో కాంటాను పరిశీలిస్తున్న పౌరసరఫరాల శాఖ రాష్ట్ర కమిషనర్ చౌహాన్

ఆలేరు రూరల్, ఏప్రిల్ 24: కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ప్రతీ ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తామని పౌర సరఫరాల శాఖ కమిషనర్ దేవేందర్‌సింగ్ చౌహాన్ అన్నారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం కొనుగోలుచేస్తున్న కేంద్రాల వద్దకు తెచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరిచి, ఆరబెట్టిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తెస్తే వెంటనే కొనుగోలు చేస్తామన్నారు. రైతులకు చెల్లించాల్సిన బిల్లులను నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. ఆలేరులో మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. అకాల వర్షాలకు భయపడి రైతులు తక్కువ ధరకు తమ ధాన్యాన్ని విక్రయించవద్దన్నారు. కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు కలిగినా తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్‌రెడ్డి, డీటీవో అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్‌కు బ్యాంక్ డబ్బులు వాడిన క్యాష్ ఇన్‌చార్జి అరెస్ట్



అనిల్‌కుమార్

వలిగొండ, ఏప్రిల్ 24 : ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పెట్టుబడి పెట్టడానికి బ్యాంక్ నుంచి నగదును అపహరించిన క్యాష్ ఇన్‌చార్జిని బుధవారం పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేటకు చెందిన కాలేరు అనిల్ కుమార్ మండలకేంద్రంలోని ఎస్‌బీఐ వలిగొండ బ్యాంకు లో క్యాష్ ఇన్‌చార్జిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 16 నుంచి విధులకు హాజరుకాకపోవడంతో ఆ మరుసటి రోజున బ్యాంక్ మేనేజర్ మౌనిక సిబ్బంది సహకారంతో అతడి కేబిన్‌ను తనిఖీ చేయగా రూ.15,50,000 నగదు తేడా ఉన్నట్లు గుర్తించారు. సదరు క్యాష్ ఇన్‌చార్జి నగదును అపహరించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదుచేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరంచేశారు. బ్యాంకు ఉన్నతాధికారులు స్ట్రాంగ్ రూం, ఏటీఎం, బంగారు రుణాలపై అంతర్గత తనిఖీ చేపట్టగా మొత్తం రూ.37,63,000 నగదు దుర్వినియోగం అయినట్లు నిర్ధారించారు. ఆ డబ్బును అనిల్‌కుమార్ ఆన్‌లైన్ బెట్టింగులో పెట్టినట్లు వెల్లడైంది. అతడిని అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

కదులుతున్న కారులో మంటలు

● పాక్షికంగా కారు దగ్ధం.. తప్పిన ప్రాణాపాయం



సూర్యాపేటక్రైం, ఏప్రిల్ 24: కదులుతున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పాక్షికంగా దగ్ధమైంది. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ సంఘటన జరిగింది. కారు యజమాని కలకోట్ల విజయ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన విజయ్‌కుమార్ ఈ నెల 27న సూర్యాపేటలో జరిగే తన సోదరుడి వివాహం నిమిత్తం భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి కారులో(రేనాల్ట్ ట్రైబర్/టీఎస్29ఎం1460) మూడు రోజుల క్రితం సూర్యాపేటకు వచ్చారు. శుభకార్యానికి అవసరమైన సామాగ్రిని కొనుగోలుచేసేందుకు బుధవారం ఉదయం కుటుంబ సభ్యులు, సోదరుడికి కాబోయే భార్యతో కలిసి కారులో ఇంటి నుంచి బయలుదేరారు. అప్పుడప్పుడు కారు ఇంజన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తటంతో జాతీయ రహదారిపై ఉన్న షోరూంలో మరమ్మతులు చేయించేందుకు సూర్యాపేటలోని పూల సెంటరు నుంచి ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల వైపు బయలుదేరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోకి రాగానే కారు ఇంజన్ నుంచి ఒక్కసారిగా పొగలు రావటంతో కారు నడుపుతున్న విజయ్‌కుమార్ వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపి, అందరూ బయటకు దిగారు. ఇంజన్ నుంచి మంటలు చెలరేగి ముందుభాగం కాలిపోవటంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారమిచ్చారు. సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు.

బాల సదన్ పర్యవేక్షణలో చిన్నారులు

గరిడేపల్లి, ఏప్రిల్ 24: సూర్యాపేట జిల్లా గరిడేపల్లికి చెందిన ముగ్గురు చిన్నారులు బుధవారం కూడా అధికారుల పర్యవేక్షణలోనే ఉన్నారు. గరిడేపల్లి మండలం రాయినిగూడెం ప్రాంతానికి చెందిన రామతిలకం తన మనవళ్లు, మనవరాలితో బిక్షాటన చేయిస్తుండటంతో సమాచారం అందుకున్న బాలల సంరక్షణ అధికారి సాయి త్రిలోక్ చిన్నారులను కలిసి సూర్యాపేటలోని బాలసదన్‌కు తరలించారు. కాగా బుధవారం రామతిలకం సూర్యాపేటకు వెళ్లి సాయిత్రిలోక్‌ను కలిసి తమ చిన్నారులను అప్పగించాలని కోరింది. అయితే అధికారులు పిల్లలను ఆమె వెంట పంపేందుకు నిరాకరించడంతో పాటు తల్లిదండ్రులు వస్తే అప్పగిస్తామని తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో చిన్నారుల తండ్రి చింతలచెరువు సతీష్ బాలసదన్ అధికారులకు ఫోన్ చేసి చిన్నారులను తీసుకువెళతామని సమాచారం అందించాడు. కానీ వెళ్లలేదు. రెండు రోజులు వేచి చూసి చిన్నారుల విషయంలో ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని సాయిత్రిలోక్ తెలిపారు.

తండ్రి జానారెడ్డి బాటలోనే రఘువీర్‌రెడ్డి

తమ ఇష్టదైవం సత్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు



సత్యనారాయణస్వామి ఆలయంలో రఘువీర్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న అర్చకుడు

నాగార్జునసాగర్, ఏప్రిల్ 24 : నల్లగొండ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడుతున్న కుందూరు రఘువీర్‌రెడ్డి తండ్రి జానారెడ్డి, సోదరుడు జైవీర్ రెడ్డి బాటలోనే నడిచాడు. 1985 నుంచి ఎన్నికల సమయంలో నామినేషన్‌కు బయలుదేరే ముందు నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని సత్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొనడం ఆనవాయితీ. అదే పద్ధతిని సాగర్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన జైవీర్ అనుసరించారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడుతున్న రఘువీర్‌రెడ్డి కూడా బుధవారం నామినేషన్‌కు వెళ్లే ముందు సత్యనారాయణస్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఇంటి వద్ద తల్లిదండ్రులకు రఘువీర్‌రెడ్డి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకోగా తల్లి సుమతి, భార్య లక్ష్మిలు హారతి ఇచ్చారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ప్రసాద్, రాంబాబు, చంద్రశేఖర్‌రెడ్డి, కిశోర్, నందికొండ మునిసిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, రామకృష్ణ, విక్రం, మోహన్, జంగయ్య, శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సారా తయారీ, విక్రయిస్తున్న ఏడుగురి అరెస్టు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 24 : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సారా తయారీతో పాటు విక్రయిస్తున్న 12 మందిపై కేసు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్‌రెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలో సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 50 మంది సిబ్బందితో ఎనిమిది టీంలను ఏర్పాటుచేసి గరిడేపల్లి మండలం మంగాపురంతండా, రేగులగడ్డతండా, కుతుబ్‌షాపురంలో తనిఖీలు చేసి 12మందిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితులు నుంచి 42లీటర్ల సారా, 20కిలోల పటిక, 50కిలోల తెల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నామన్నారు. రేగులగడ్డకు చెందిన బాణోతు పద్మ, సునీత, జగన్, సవారి, కుతుబ్‌షాపురానికి చెందిన మేకల పద్మ, మంగాపురానికి చెందిన ధరావత్ కళమ్మ, ధరావత్ బాషాను అరెస్టు చేశామన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఇప్పటికే 117 కేసులు నమోదుచేసి రూ.30లక్షల విలువైన బెల్లం, సారా, మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నాగార్జునరెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్ అధికారులు పాల్గొన్నారని తెలిపారు. ఎవరైనా బెల్ట్‌షాపులు నిర్వహించినా, నాటుసారా తయారు, విక్రయించినా కఠిన చర్యలు తప్పవన్నారు.

రైతులకు అన్యాయం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

● రోడ్‌షోలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్





అన్నెపర్తి వద్ద స్థానికులతో మాట్లాడుతున్న కేసీఆర్, తిప్పర్తి వద్ద బస్సు నుంచి కార్యకర్తలు, నాయకులకు అభివాదం

నల్లగొండ రూరల్ / తిప్పర్తి/ నకిరేకల్/ మాడ్గులపల్లి, ఏప్రిల్ 24 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేస్తోందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. బుధవారం సాయంత్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నుంచి రోడ్‌షోకు వెళుతూ, అనంతరం అక్కడి నుంచి సూర్యాపేట జిల్లా కేంద్రానికి వెళ్లారు. ఈ సందర్భంగా నల్లగొండ, తిప్పర్తి, మాడ్గులపల్లి, నకిరేకల్ ప్రాంతాల్లో మాట్లాడారు. తిప్పర్తి , తిప్పర్తి కేంద్రాల్లో పార్టీ కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బస్సులో నుంచి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో నీటిఎద్దడి రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. భవిష్యత్ రోజుల్లో ఉపయోగపడేలా నల్లగొండ జిల్లాకు దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ ప్రాజెక్టును తమ ప్రభుత్వ హయాంలో చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల ముందు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి గెలిచాక మరిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి 204 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ విషయాన్ని సీఎంకు తెలియజేస్తే 72గంటల్లో న్యాయం చేస్తాం వివరాలు చెప్పాలని సవాల్ చేశారన్నారు. అయితే వారు అడిగిన 4 గంటలలోపే ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల వివరాలు అందజేస్తే ఇప్పటివరకు ఆదుకోలేదన్నారు. ఎన్నికల్లో వాగ్దానాలు చేసిన తులం బంగారం ఇచ్చారా అని ప్రజలను అడిగారు. ఇలా ఎన్నో హామీలను పక్కన పట్టిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలన్నారు. కంచర్ల కృష్ణారెడ్డికి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కోరారు. కేసీఆర్‌కు బుధవారం రాత్రి నకిరేకల్‌లోని చీమలగడ్డలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. రోడ్‌షో అనంతరం సూర్యాపేటకు వెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో కేసీఆర్ వెంట మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర నాయకులు చకిలం అనిల్‌కుమార్, తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, బీఆర్ఎస్ తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి,ప్రధానకార్యదర్శి వనపర్తి నాగేశ్వర్‌రావు, కందుల లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, సైదులు పాల్గొన్నారు.

● నకిరేకల్‌లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్‌యాదవ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, బూడిద భిక్షమయ్యగౌడ్, నకిరేకల్ మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ మాద ధనలక్ష్మి పాల్గొన్నారు.

రైతులతో మాటామంతీ

బస్సుయాత్రలో భాగంగా మిర్యాలగూడకు వెళ్తున్న కేసీఆర్‌కు నల్లగొండ పరిధిలోని అన్నెపర్తి స్టేజీ వద్ద గ్రామ రైతులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్ అరవింద్‌రెడ్డి స్వాగతంపలికారు. ఈ సందర్భంగా రైతులతో కేసీఆర్ ముచ్చటిస్తూ పంటలు ఏవిధంగా పండాయని, కరెంట్ సరఫరా ఏవిధంగా ఉందని, నీటి సమస్య ఏమైనా ఉందా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నల్లగొండ పట్టణ పరిధిలోని ఆర్జాలబావి పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్ర వద్ద రైతులు, హమాలీలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మాడ్గులపల్లిలో టీ, స్నాక్స్ తీసుకున్న కేసీఆర్

మాడ్గులపల్లిలోని విడిది హోటల్‌లో కేసీఆర్ కాసేపు ఆగారు. స్నాక్స్ టీ తీసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. హోటల్‌లో కేసీఆర్ 35 నిమిషాల పాటు ఉన్నారు.

చౌటుప్పల్ నుంచి వెళ్లిన కేసీఆర్ బస్ యాత్ర

చౌటుప్పల్ టౌన్: బస్సు యాత్రలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మీదుగా మిర్యాలగూడకు వెళ్లారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి వెంట బస్‌లో ముందు సీట్లో కూర్చున్న కేసీఆర్ అభివాదం చేసుకుంటు ముందుకు సాగారు.







నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి నామినేషన్‌కు హాజరైన కార్యకర్తలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ, ర్యాలీ సందర్భంగా అభివాదం చేస్తున్న వామపక్షాల నేతలు, ఎండవేడిమి తట్టుకోలేక తలకు కండువా చుట్టుకుని వస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మతోన్మాద బీజేపీని ఓడించాలి



సీపీఐ కార్యాలయంలో మాట్లాడుతున్న జానారెడ్డి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 24: మతోన్మాద బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి గెలిపించాలని మాజీ మంత్రి కుందురు జానారెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందురు రఘువీర్ రెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్‌తో కలిసి సీపీఐ నాయకులతో సమావేశమయ్యారు. ముందుగా సీపీఐ కార్యాలయానికి చేరుకున్న జానారెడ్డికి ఆ పార్టీ నాయకులు స్వాగతంపలికారు. నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు, కాంగ్రెస్‌లకు కంచుకోటగా ఉందని ఈ రెండు పార్టీలు ఎప్పుడు కలిసి పనిచేసినా అఖండ మెజార్టీతోనే విజయం సాధించారని గుర్తుచేశారు. తన కుమారుడు రఘువీర్‌ను గెలిపించాలని కోరారు.

లౌకిక శక్తులంతా ఏకం

దేశంలో మతోన్మాదం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఓడించేందుకు లౌకికశక్తులు ఏకమై ఇండియా కూటమిగా ఏర్పడ్డాయని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి అన్నారు. కూటమి పొత్తులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ మద్దతు తెలిపిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ కలిసి పనిచేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ కలిసి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, ఉమ్మడి జిల్లా నాయకులు గన్నా చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్, మల్లేపల్లి ఆదిరెడ్డి, వీరస్వామి, బొల్గురి నర్సింహ, బంటు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకటరమణ, గురిజా రామచంద్రం, వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య, ఉస్తెల సృజన, మల్లేశ్వరి, కంబాల శ్రీను, ఉస్తెల నారాయణరెడ్డి, నూనె రామస్వామి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లు



భువనగిరిలో నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయన వెంట ఎమ్మెల్యే వేముల వీరేశం, బీర్ల అయిలయ్య, మందుల సామేల్, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



నల్లగొండలో నామినేషన్ అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఆయన వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్, నల్లగొండ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య

విహారయాత్రలో విషాదం

కారు అదుపు తప్పిన ఘటనలో ఇద్దరు మృతి

మృతులది హైదరాబాద్‌లోని యాకత్‌పుర







అజహర్, సమీరాబేగం మృతదేహాలు

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 24: విహారయాత్ర ఆ స్నేహితుల కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఎంతో ఆనందంతో బయలుదేరగా, వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. బుధవారం నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలో ఈ సంఘటన జరిగింది. గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని యాకత్‌పుర ప్రాంతానికి చెందిన మహమ్మద్ అజహర్(32), అతడి ముగ్గురు స్నేహితులు సమీరాబేగం(25), జహీర్, మధియ కలిసి నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌కు విహారయాత్రకు హైదరాబాద్ నుంచి కారులో ఉదయం బయలుదేరారు. మధ్యాహ్నం నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం ఘనపురం స్టేజీ శివారు కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిలోని ఏఎమ్మార్పీ ప్రధానకాల్వ వద్దకు రాగానే కారు అతివేగంతో అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న హెచ్ఎండబ్ల్యూఎస్ గేట్‌వాల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముందు కూర్చున్న అజహర్, సమీరాబేగం అక్కడికక్కడే మృతి చెందారు. వెనుక సీటులో ఉన్న జహీర్, మధియలకు తీవ్రగాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం వారిని అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. ఇద్దరి మృతదేహాలను దేవరకొండ మార్చురీకి తరలించారు. జహీర్ సోదరుడు ఫారీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మరో ప్రమాదంలో యువకుడు..

నూతనకల్, ఏప్రిల్ 24 : సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూర్(ఎస్) మండలం పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన బీమగాని గణేష్(25) ఎర్రపహాడ్ వైపు నుంచి నూతన్‌కల్ వైపు వెళ్తూ రోడ్డు పక్కన గోతిలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు.

ఆటోను ఢీకొన్న ట్యాంకర్: ఏడుగురికి తీవ్రగాయాలు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 24 : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని వేపలసింగారం రోడ్డులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతలపాలెం మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన కానుగ వీరబాబు కుమార్తె వివాహం గరిడేపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన యువకుడితో జరుగుతుండగా పరిగి నాగమణి, కారెంగుల మంగమ్మ, దాసు లక్ష్మి, వెంకటరమణ, పోగుల రాజేశ్వరి, మనీషా, గోపిలు కాను వీరబాబుకు చెందిన టీఎస్29బీ 9291 ట్రాలీ ఆటోలో పెళ్లి వేడుకలో పాల్గొని తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. హుజూర్‌నగర్ శివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న టీఎస్29టీ6519 సిమెంట్ ట్యాంకర్ డ్రైవర్ నిమ్మనగోటి సోమయ్య అతివేగంతో ఆటోను ఢీకొట్టాడు. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్పందించిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. శేషం గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మరో రెండు అడుగులు పెరిగిన మూసీ నీటిమట్టం



ప్రస్తుతం కేతేపల్లి సమీపంలోని మూసీ ప్రాజెక్టులో జలకళ

కేతేపల్లి / శాలిగౌరారం, ఏప్రిల్ 24 : వేసవి ఎండల తీవ్రతకు ప్రాజెక్టుల నీటినిల్వలు తగ్గడం, చెరువులు, కుంటలు ఎండిపోవడం సాధారణం. కాగా ఇందుకు భిన్నంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద నీటివనరుగా ఉన్న మూసీ ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతూవస్తోంది. 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు ఈ నెల మొదటి వారంలో సాగునీటి విడుదలను నిలిపి వేసే నాటికి నీటిమట్టం 618అడుగులు (0.38టీఎంసీలు) కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఈ క్రమంలో మూసీ నది ఎగువన గల ధర్మారెడ్డికాల్వ, పిల్లాయిపల్లి, ఆసిఫ్‌నహర్ కత్వలు, ఇతర ఫీడర్ ఛానళ్లకు హైదరాబాద్ నగరం నుంచి వచ్చే డ్రైనేజీ, వృథా నీటిని మళ్లించడంతో చిట్యాల, రామన్నపేట, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలంలోన్ని పలు చెరువులు, కుంటలు నిండి అలుగులు పోస్తున్నాయి. ఆయా చెరువులు, కుంటల అలుగుల నుంచి వచ్చే నీరంతా ప్రస్తుతం దిగువన గల మూసీ ప్రాజెక్టుకు చేరుతుండడంతో 10 రోజులుగా ప్రాజెక్టుకు దాదాపు 300క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. దీంతో వారం రోజుల క్రితం 620అడుగులకు(0.48టీఎంసీలు) చేరిన ప్రాజెక్టు నీటిమట్టం బుధవారం సాయంత్రానికి మరో రెండు అడుగుల మేర పెరిగి 622.10అడుగులు(0.60టీఎంసీలు)గా నమోదైంది. ఎగువ నుంచి 474 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 23 క్యూసెక్కుల మేర నీరు లీకేజీలు, ఆవిరి రూపంలో వెళుతోంది. కాగా గత ఏడాది ఇదే సమయానికి ప్రాజెక్టు నీటిమట్టం 627.80అడుగులు(1.12టీఎంసీలు)గా, ఇన్‌ఫ్లో 486క్యూసెక్కులుగా ఉంది. ఇదిలా ఉండగా నల్లగొండ జిల్లాలో మధ్యతరహా నీటి ప్రాజెక్టుల్లో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు నీటి మట్టం పెరుగుతూ వస్తోంది. వారం రోజుల నుంచి పల్లివాడ ఫీడర్‌ఛానల్ నుంచి ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా బుధవారం సాయంత్రానికి 9 అడుగులకు చేరింది. దీంతో ప్రాజెక్టు పరిధిలోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరద 20రోజులు కొనసాగితే ప్రాజెక్టు నిండే అవకాశం ఉంటుందని రైతులు తెలిపారు.

చెరువులో ఈతకు వెళ్లి

విద్యార్థి గల్లంతు



గల్లంతైన ఖలీల్

మర్రిగూడ, ఏప్రిల్ 24: నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం చర్లగూడెంలో చెరువులో ఈతకు వెళ్లి విద్యార్థి గల్లంతయ్యాడు. ఎస్ఐ రంగారెడ్డి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా గట్టుప్పల మండలం అంతంపేట గ్రామానికి చెందిన మహ్మద్ హుస్సేన్, అస్మతిలకు ఇద్దరు కుమారులు కాగా, ఖలీల్(16) పెద్దవాడు. తల్లిదండ్రులిద్దరూ వ్యవసాయ కూలీలు. ఖలీల్ నల్లగొండలో మైనార్టీ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు వేసవి సెలవులు ఇవ్వడంతో స్వగ్రామానికి వచ్చాడు. బుధవారం మధ్యాహ్నం అతడి స్నేహితులు చాంద్, చరణ్‌లతో కలిసి మర్రిగూడ మండలం చర్లగూడెం చెరువులో ఈత నేర్చుకోవడానికి వెళ్లారు. ఈత నేర్చుకోవడానికి ముగ్గురూ చెరువులోకి దిగారు. కొంతదూరం నడుచుకుంటూ వెళ్తుండగా అక్కడ లోతుగా ఉండగా ఖలీల్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగాడు. ఇది గమనించిన ఇద్దరు స్నేహితులు భయపడి వెనక్కి తిరిగి ఒడ్డుకు చేరుకున్నారు. ఖలీల్ నీటిలో మునిగిపోయాడు. రక్షించాలంటూ కేకలు వేశారు. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో స్నేహితులు నిరాశ చెంది ఏడుస్తూ మర్రిగూడ పోలీసుస్టేషన్‌కు చేరుకుని జరిగిన సంఘటనను వివరించారు. వెంటనే స్పందించిన ఎస్ఐ సిబ్బందితో చెరువు వద్దకు చేరుకుని ఖలీల్ కోసం గాలించారు. గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టినప్పటికీ ఆచూకీ లభించలేదు. ముగ్గురి స్నేహితుల్లో ఏ ఒక్కరికీ ఈత రాకపోవడంతో ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న ఖలీల్ తల్లిదండ్రులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఘటనపై విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎర్రపహాడ్‌లో చోరీ

నూతన్‌కల్ ఏప్రిల్ 24:సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం ఎర్రపహాడ్ గ్రామంలో బుధవారం చోరీ జరిగింది. పగటిపూట పొలానికి వెళ్లి వచ్చే సరికి దొంగతనం చోటుచేసుకుంది. ఎస్ఐ జూకూరు సైదులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అనంతుల మహేష్ భార్యతో కలిసి మధ్యాహ్నం పొలానికి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చే సరికి ఇంట్లోని వస్తువులు చిందరవందరగా ఉన్నాయి. ఇంట్లో దాచిన రూ.లక్ష నగదు, నాలుగున్నర తులాల బంగారు గొలుసు లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని తుంగతుర్తి సీఐ శ్రీను, ఎస్ఐ, ఫింగర్ ప్రింట్ సిబ్బంది పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా వేసవిలో ఆరు బయట పడుకునే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. చోరీలో సుమారు రూ.3.5 లక్షలకు పైగా సొత్తు పోయిందని బాధితుడు మహేష్ తెలిపారు.

ఇంటర్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ



ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రగతి యాజమాన్యం

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

రాష్ట్ర విద్యాశాఖ బుధవారం వెల్లడించిన ఇంటర్ ఫలితాల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలను ప్రకటించిం ది. ఈ ఫలితాలను పరిశీలిస్తే నల్లగొండ జిల్లాలో ఇంటర్ ప్ర థమ సంవత్సరంలో మొత్తం 11వేల 550 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 6,610 మంది ఉత్తీర్ణత (57.2 శాతం) సా ధించారు. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మొత్తం 11474 మంది పరీక్షలు రాయగా, 7854 మంది (68.45 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

ఇంటర్ ఫలితాల్లో గౌతమి ప్రభంజనం

నల్లగొండటౌన్: ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో నల్లగొండలోని గౌతమి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జి.నమ్రత, షేక్. అఫ్రీన్ 1000 మార్కులకు 992 మార్కులు, అబ్దుల్ రహమాన్ ఎన్. సరస్వతి 990మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను యాస్మిన్, సీహెచ్. లక్ష్మీప్రసన్న, మహ్మద్ ఉజైర్ 983లు మార్కులు సాధించారు. ఇక ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను గోపిచంద్, బి. అఖిల, సీహెచ్. యమున. విశ్వనాథుల హేమచందర్‌లు 468 మార్కులు, ఎల్ శరణ్య, ఆర్.సింధు, టి. కావ్య, అలీషామెహరిన్, బి. ఆకాష్, పి.నాగరాజులు 467 మార్కులు, డి.పరశురామ్ 466 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో 440మార్కులకు గాను యాస తితిక్ష, బి.పూజ 437 మార్కులు, మలీహతస్నీమ్ 436, ఎస్.భూమిక, మరియాతరుణమ్ 435 మార్కులు సాదించారు. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యార్థులను గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్లు కాసర్ల వెంకట్‌రెడ్డి, చల్లా వెంకటరమణ, కొమ్మిడి రఘుపాల్‌రెడ్డి, పుట్ట వెంకటరమణారెడ్డి అభినందించారు.

రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ప్రగతి విద్యార్థులు

ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మొదటి, రెండోస్థాయి ర్యాంకులను సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కళాశాలకు చెందిన ఎం.విజయ్‌కుమార్, వి.మీనాక్షి, మనార్‌జైనాలు 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో, ఎన్.ఉత్తేజ్, ఎం.మనీషా, ఎం.శివ, కె.దీక్షిత, డి. గాయత్రి, సీహెచ్. శ్రీనిధి, పి.సింధు, 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. బైపీసీ విభాగంలో కె. ఉజ్వల 440 మార్కులకు గాను 437, టి. భవ్య, బి.భువనేశ్వరి, ఇ.అక్షయ, సీహెచ్ శివాని, సుహానా ఫిర్‌దోస్ 436 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె.పవన్‌కుఆర్ ఆర్.మౌనిక 1000 మార్కులకు 992 మార్కులు, జె. సాయిచందన, బి.సిరిచందన 990 మార్కులు, పి. వివేకానందరెడ్డి, బి.వెన్నెల, ఏ.వైష్ణవి, కె.హర్షిత 989 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎం.ఆశ్రిత్ 987 మార్కులు, కె.విష్ణుకుమార్‌రెడ్డి 986, సీహెచ్.శ్రీవైష్ణవి 984, బి. తరణి 983, బి.దుర్గాప్రసాద్ 981, బి.తులసి 980 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులను కళాశాల చైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు ఏ.నరేందర్‌బాబు, ఎన్.శశిధర్‌రావు, చందా శ్రీనివాస్, పైళ్ల రమేష్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందించింది.



విద్యార్థులను అభినందిస్తున్న గౌతమి యాజమాన్యం

ఇంటర్ ఫలితాల్లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

ఇంటర్ ఫలితాల్లో పట్టణానికి చెందిన గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి విజయదుందుభి మోగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను డి.శ్రావణి 992 మార్కులతో జిల్లా ఫస్ట్ ర్యాంకు, బైపీసీ విభాగంలో సీహెచ్ చంద్రిక 988 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను టి. గణేష్ 466, జి.అక్షయ, ఎస్.పవన్‌కుమార్ 465 మార్కులు, బైపీసీ విభాగంలో పి.ఎల్లేశ్వరి 440 మార్కులకు గాను 434 మార్కులు, జి.ఉమామహేశ్వరి 433 మార్కులు సాధించి గీ తాంజలిని మరోసారి అగ్రగామిగా నిలిపారు. ఉత్తమ మా ర్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ మల్లారెడ్డి, డైరెక్టర్లు, ఎ. విమోచనరెడ్డి, కె.రాజేందర్‌రెడ్డి, ఎ. జనార్ధన్‌రెడ్డి అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ఆల్ఫా ఆల్‌టైం రికార్డు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆల్ఫా కళాశాల మరోసారి అగ్రగామిగా నిలిచింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె.క్రాంతి 1000 మార్కులకు గాను 977 మార్కులు, ఎన్.ప్రియాంక, కె.నవ్య 968 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎన్. పల్లవి 969 మార్కులు సాధించగా, సీఈసీ విభాగంలో ఆర్.దీపిక 1000 మార్కులకు గాను 966 మార్కులు, హెచ్ఈసీలో నజ్రా అమీన్ 932, ఎంఎల్‌టి విభాగంలో జె. నరేష్ 938 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో బైపీసీ విభాగంలో కళాశాలకు చెందిన ఎ.అనూష 440 మార్కులకు గాను 431 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీసీ విభాగంలో కె.వైష్ణవి 470 మార్కులకు గాను 468 మార్కులు, వై.శ్రీవల్లి 466 మార్కులు, జె.శివ 465 మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో ఎండీ. నమౌనుద్దీన్ 500 మార్కులకు గాను 493 మార్కులు, హెచ్ఈసీలో పి.నిచ్చల 500లకు గాను 490 మార్కులు, సీఈసీ విభాగంలో ఎ.ప్రసన్న 433 మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో షేక్. అమీరా, డి.శివాని 500 మార్కులకు గాను 479 మార్కులు, ఎంఎల్‌టీ విభాగంలో సీహెచ్. ధనుష్ 472, ఎల్ఎంఅండ్‌టీ విభాగంలో ఎస్.పూజిత 466 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆల్ఫా విద్యాసంస్థల చైర్మన్ బాదని నర్సింహగౌడ్, ప్రిన్సిపాల్ బాదిని రవికుమార్, అధ్యాపకులు ఎం.లింగస్వామి, ఎం.యాదగిరిరాజు, వెంకన్న, ఎస్.శ్రీనివాస్, ఎం. శాతవాహనాచారి, సీహెచ్. శ్రీరాములు, భూపాల్, బి. శేఖర్, రమేష్ తదితరులు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ వేదాంత విద్యార్థులు

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో పట్టణానికి చెందిన శ్రీ వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కళాశాలకు చెందని వెంపల శ్రావ్య 1000 మార్కులకు గాను 978 మార్కులు, బైపీసీ విభాగంలో గుండెబోయిన మానస 975 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో దాసరి శ్రీసిరి 470 మార్కులకు గాను 459 మార్కులు, జె.అంకిత 458 మార్కులు, ఎన్. శిరీష 455 మార్కులు, బైపీసీ విభాగంలో జి.లక్ష్మీప్రసన్న 440 మార్కులకు గాను 425, జి. రేణుక 405 మార్కులు సాధించి అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాస్‌రావు, అధ్యాపకులు రఘు, సైదులు, రాజు, నాగరాజు, సతీష్, శ్యాం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

లిటిల్‌ఫ్లవర్ విద్యార్థుల జయకేతనం

ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్ జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో కళాశాలకు చెందిన ఉమ్మెమా తనిమ్ 470 మార్కులకు గాను 461 మార్కులు సిరి 460 మార్కులు, దుర్గాభవానీ 456 మార్కులు సాధించింది. బైపీసీ విభాగంలో వైష్ణవి 440 మార్కులకు గాను 436 మార్కులు రోజా 435, మహేశ్వరి, సీహెచ్ మందని 432 మార్కులు సాధించారు. అదేవిధంగా సీఈసీ విభాగంలో మహమూద 500 మార్కులకు 447 మార్కులు, జి. కాశ్య 443, జి. చైతన్య 423 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫ లితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ వసంత అభినందించారు.

సత్తాచాటిన కేఎల్ఎన్ విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్: ఇంటర్ ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రథమ సంవత్సర ఎంపీపీ విభాగంలో ఎస్‌కే. నౌషిన్ 467/470, కే.హాసిత, మనోజ్ఞ, ఎస్‌కే. అఫ్తాన్ 466/470 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇక బైపీసీ విభాగంలో షైస్తఅంజూమ్ 435/440, సమీన 432, సమీ ఖసిఫా 431మార్కులతో సత్తా చాటినట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో బి.చరిత 985/1000, సీహెచ్. పవన్ 982, ఆర్. శ్రవణ్ 981, గీతాంజలి 980 మార్కులు సాధించారన్నారు. ఇక బైపీసీ విభాగంలో పి.సంజన 986/1000, ఎన్.సమీర్ 983/1000 మార్కులతో పట్టణానికి గుర్తింపు తెచ్చినట్లు పేర్కొన్నారు. ఇక జూనియర్, సీనియర్ ఇంటర్‌లో మరో 20మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ఏటేటా ఉత్తమ మార్కులు సాధించడం సమష్టి కృషి ఫలితమేనని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు తినిపించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పీఎల్ఎన్‌రెడ్డి, హన్మంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

● **నల్లగొండ టౌన్:** ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థలకు చెందిన నల్లగొండ బ్రాంచ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ సత్తా చాటారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో టి. తారకరాము 470 మార్కులకు గాను 468 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించాడు. అదే విధంగా టిసాత్విక, ఎస్.నేహా, టి.ఆశ, ఎం. భావన 466 మార్కులు, ఎం.స్ఫూర్తి, బి.సుమన్ 465 మార్కులు సాధించారు. బైపీసీ ప్రథమ సంవత్సరం విభాగంలో వి. తేజశ్రీ 437 సాధించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం.వైశాలి 990, బి.అక్షిత 866, బైపీసీ విభాగంలో విన్సీ 877 మార్కులు సాధించి సత్తా చాటారు. విద్యార్థులను ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, సీఈవో సురేందర్‌రెడ్డి, నల్లగొండ జోనల్ ఇన్ చార్జి శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ రాజశేఖర్‌రెడ్డి కమలాకర్, సతీష్ రెడ్డి, ఏవో సరితారెడ్డి, అధ్యాపక బృందం అభినందించింది.

● నల్లగొండ పట్టణంలోని అరోరా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎస్.శివాని 470 మార్కులకు 467 మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎస్.గణేష్ 461, ఉదయ్ 460 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో ఎ. శివాని 990 మార్కులు, అఫ్రా ఏరన్ 978, జ్యోతిర్మయి 978 మార్కులు సాధించింది. వారిని అరోరా విద్యాసంస్థల సీఈవో గొర్రె వెంకట్‌రెడ్డి అభినందించారు.

● నల్లగొండ పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ప్రథమ సంవత్సరం ఎం పీసీ విభాగంలో ఎ.సంజయ్‌కుమార్ 468, ఎస్. అభిశ్రయన్‌రెడ్డి, పి.హర్షిత్, సి.స్నేహలత, పి.శ్రీజ 467 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఆయెషా తహిమీద్ 435 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జి.జశ్వంత్‌రెడ్డి 988, జి.జయంత్‌రెడ్డి, డి.సహస్ర 986 మార్కులు సాదించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో ఎం.సాత్విక 986 మార్కులు, సాధించి సత్తా చాటా రు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బొల్లం లింగయ్య యాదవ్, ఏజీఎం వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

● **నార్కట్‌పల్లి:** నార్కట్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 66.50 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తం 66 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎంపీసీ, బైపీసీ విభాగాలకు చెందిన 43 మంది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఇస్మాయిల్ మహ్మద్ తెలిపారు.

● నార్కట్‌పల్లిలోని స్ఫూర్తి ప్రైవేట్ కళాశాలకు చెందిన 14 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 14 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ శైలేష్‌కుమార్ తెలిపారు.

● **మిర్యాలగూడ టౌన్:** ఇంటర్ ఫలితాల్లో అరోరా జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినట్లు సీఈవో గొర్రె వెంకటరెడ్డి తెలిపారు. ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో ఎస్. శివాని 467, గణేష్ 461, ఉదయ్ 460 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో అప్పల శివాని 990, అఫ్రాఎరన్ 983, జ్యోతిర్మయి 978 మార్కులతో రాష్ట్ర, జిల్లా స్థాయి గుర్తింపు తేవడం హర్షనీయమన్నారు.

● **నిడమనూరు:** నిడమనూరు ఆదర్శ పాఠశాలకు చెందిన ఎంపీసీ ప్రథమ సంవత్సరం భాగంలో జిల్లెపల్లి ప్రమోద్ 465 మార్కులు సాధించాడు. కొక్కు విఘ్నేష్ 459, బైపీసీ విభాగంలో గణపురం నందిని 393, ఎంఈసీలో కె. రేణుక 248 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో పాశం ఝాన్సీ 955, బైపీసీలో చుక్క అంజలి 886 సాధించగా ప్రిన్సిపాల్ రంజిత అభినందించారు.

● **చండూరు:** చండూరులోని కస్తూర్బా గాంధీ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 34 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. నందిని 927 సాధించింది. ప్రథమ సంవత్సరంలో 51 మంది విద్యార్థుల్లో 41మంది విద్యార్థులు 80శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ మంజుల తెలిపారు.

● **దేవరకొండ:** దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని మేఘన 944 మార్కులు, హెచ్ఈసీ విద్యార్థిని శ్రీవాణి 941 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సునీత తెలిపారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండలంలోని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తాచాటారు. ఎస్సీ గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరానికి 70 శాతం, ప్రథమ సంవత్సరానికి 92 శాతం, ఎస్టీ గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరానికి 83.8 శాతం, ప్రథమ సంవత్సరానికి 60.71 శాతం, బీసీ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరానికి 72.85శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ పేర్కొన్నారు.

కొండమల్లేపల్లి: నేరేడుగొమ్ము మండలం గుర్రపుతండాకు చెందిన ఇస్లావత్ సుక్య, లక్ష్మి దంపతుల కుమార్తె సరిత ఎస్సీ గురుకుల కళాశాలలో ఇంటర్ చదవుతుంది. ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సర విభాగంలో 976 మార్కులు సాధించింది. తల్లి సాధారణ కూలీ పనులు చేస్తుండగా.. తండ్రి ఆటో డ్రైవర్‌గా కుటుంబాన్ని పోషిస్తున్నారు.

కేతేపల్లి: ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని రాయపురం సెయింట్ ఆన్స్, మోడల్ స్కూల్, కస్తూర్బా కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.

మునుగోడు: మునుగోడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) బాలికలు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 57మందిలో 45 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారని, ద్వితీయ సంవత్సరంలో 57 మందికి 52 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించి 91.23 శాతంలో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రత్యేక అధికారి సంధ్యారాణి తెలిపారు.

శాలిగౌరారం: మండల కేంద్రానికి చెందిన దేవరకొండ శ్రీవాణి ఇంటర్ ద్వితీయ సంవత్సర ఎంపీసీ విభాగంలో 992 మార్కులు సాధించింది. ఆమె నల్లగొండలోని గీతాంజలి జూనియర్ కాలేజీలో ఇంటర్ చదివింది. విద్యార్థిని శ్రీవాణిని గ్రామస్తులు అభినందించారు.



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో విజయకేతనం చూపుతున్న గీతాంజలి యాజమాన్యం



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానిస్తున్న ఆల్ఫా విద్యా సంస్థల చైర్మన్



శ్రీవేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న మిర్యాలగూడ కేఎల్ఎన్ కళాశాల యాజమాన్యం



ఎం. వైశాలి



టి. సాత్విక



జయంత్‌రెడ్డి

కేసీఆర్ రోడ్ షోకు ఆహ్వానం లేదు : భార్గవ్

మిర్యాలగూడ, ఏప్రిల్ 24: బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరుబాట బస్సుయాత్రకు తనను ఆహ్వానించలేదని మునిసిపల్ చైర్మన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తి రునగరు భార్గవ్ అన్నారు. బుధవారం కేసీఆర్ పర్యటనకు గంట ముందు ఆయన నివాసంలో 12 మంది మునిసిపల్ కౌన్సిలర్లు, ముఖ్య అనుచరులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు కేసీఆర్ సభకు ఆహ్వానించనందున రోడ్ షోలో పాల్గొనటం లేదని స్పష్టం చేశారు. తన తండ్రి తిరునగరు గంగాధర్ కాలం నుంచి కాంగ్రెస్ నేతలతో అనుబంధం ఉందని పేర్కొన్నారు. వారితో చ నువుగా ఉండటంతో పార్టీ మారుతున్నాననే అపోహతో భాస్కర్‌రావు తమకు బస్సుయాత్ర గురించి సమాచారం ఇవ్వలేదని ఆ రోపించారు. ఇప్పటి వరకు పార్టీ మారే ఆలోచన చేయలేదన్నారు. పుకార్ల నమ్మి మమ్ముల్ని పార్టీకి దూరం ఉంచడంపై కలత చెందామన్నారు. రెండు రోజుల్లో తమ కార్యకర్తలతో సమావేశమై చర్చించిన అనంతరం భవిష్యత్తు విధానంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. సమావేశంలో మునిసిపల్ మాజీ చైర్మన్ మెరుగు రోశయ్య, ఖాదర్, సోమయ్య, సింగిల్‌విండో చైర్మన్ బంటు శ్రీనివాస్, కౌన్సిలర్లు బంటు రమేష్, మాలోతు రాణి, కర్నె ఇందిర, పత్తిపాటి సంజాత, ఉదయ్ భాస్కర్, సాదికాబేగం, ఉబ్బపెల్లి వెంకమ్మ, అమృతం దుర్గ, బెల్లం దేవకమ్మ, చీదెళ్ల సత్యవతి, మలగం రమేష్, అబ్దుల్ సలీం, నాయకులు మధు, లింగారెడ్డి, వెంకట్‌రాములు, దుర్గారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

వర్కర్స్ కావలెను
HP పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. డ్యూటీ 8గం॥ మాత్రమే, జీతం : 15,000/-
సంప్ర॥ 9550884596
వసంత ఫిల్లింగ్ స్టేషన్
పెట్రోల్ బంక్, కనగల్ X రోడ్
గ్రా॥మం॥ కనగల్, (జి) నల్లగొండ

CLASSIFIEDS

5 ఎకరాల మాగాణి అమ్మబడును
★ కోదాడ మండలం, తొగర్రాయి సబ్‌స్టేషన్ నుండి కూచిపూడి రోడ్డు నందు 5 ఎకరాల మాగాణి భూమి అమ్మబడును. దారి, నీటి సౌకర్యం కలదు. ఎకరం 45 లక్షలు సంప్ర॥ 9848480379
AJY_152572

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి
★ TERA SATYAVARDHAN REDDY, S/o. LAXMA REDDY, R/o. VASANTHA NILAYAM, VINAY NAGAR COLONY, SAIDABAD, HYDERABAD. నా యొక్క ప్లాట్‌నెం. 202, డాక్యుమెంట్ నెం. 5911/2006, 360 చదరపు గజాలు ఒరిజినల్ డాక్యుమెంట్స్ నల్లగొండ RTC బస్టాండ్ నుండి హైదరాబాద్‌కు వెళ్తుండగా పోయినవి. దొరికినవారు సంప్ర॥ 78933 96746
AJY_

కావలెను
★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208
AJV_182865

వధువు కావలెను
★ ఆర్యవైశ్య అమ్మాయి కావలెను. 1వ, 2వ, పిల్లలు లేని వారు ఆర్యవైశ్య అబ్బాయి 35, M.Sc, M.Ed., ప్రైవేట్ లెక్చరర్, 20+15= 35 వేలు, ఆస్తి 90 లక్షలు నల్లగొండ. సెల్ : 91213 25068
AJY_134944

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED
NLG+SRPT+YGT (3Dist)
210/- Only
Extra Line 45/- Only
For Ads Contact :
NALGONDA DIST 9985413656 9985413365
SURYAPET DIST 9703618713, 9985401015
YADADRI BHONGIRI DIST 9177572576

ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలి : టీడీపీ

మునుగోడు, ఏప్రిల్ 24: ప్రజా తీర్పుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలిపోతుందని పదేపదే చెబుతున్న బీఆర్ఎస్, బీజేపీలకు లోక్‌సభ ఎన్నికలు వేదికగా ప్రజలు ఓడించి ఆ పార్టీలకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. మునుగోడులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని బీఆర్ఎస్‌కు పదేళ్ల అధికారం కట్టబెట్టినా కేసీఆర్ నియంత పాలనతో వనరులను దోచుకొని కుటుంబం అభివృద్ధి చెందిందే తప్ప ప్రజలు కాదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏళ్లుగా అమలుచేయటంలో కాలయాపన చేసి ఓటమి పాలైన బీఆర్ఎస్ నేతలకు అధికారంలో కోల్పోవటంతో జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కేవలం నాలుగు నెలలకే హామీలు అమలు చేయటం లేదని విమర్శించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో నాయకులు అప్పారావు, లింగయ్య, సైదులు, లక్ష్మీనారాయణ, సత్తయ్య, యాదయ్య, నర్సింహ, శ్రీశైలం పాల్గొన్నారు.

'రాంరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి'

మిర్యాలగూడ, ఏప్రిల్ 24: కమ్యూనిస్టు సైద్ధాంతిక ఆశయాలతో కడవరకు పేదవారి పక్షాన పోరాడిన వేముల రాంరెడ్డి ఆశయసాధనకు యువత కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం వేముల రాంరెడ్డి వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి, యువజన నాయకుడిగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. హౌజింగ్ బోర్డు కౌన్సిలర్‌గా ప్రజలకు అనేక సేవలు అందించారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించేందుకు ప్రజలు సన్నద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, పరశురాములు, తిరుపతి రాంమూర్తి, వినోద్ నాయక్, పద్మ, శ్రీనివాస్, గోవర్ధనమ్మ, పాపానాయక్, రామచంద్రు, రామారావు పాల్గొన్నారు.

పురాతన దేవాలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ

చిట్యాలరూరల్, ఏప్రిల్ 24: మండలంలోని పెద్దకాపర్తిలోని పురాతన శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ నిర్వహించారు. పూజలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. శిథిలావస్థకు చేరకముందే దాతలు పూనుకుని ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఏలేశ్వరం అమరేందర్‌శర్మ అర్చకత్వంలో భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు కాటం వెంకటేశం, కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, మర్రి జలంధర్‌రెడ్డి, ఏర్పుల నర్సింహ, నీలకంఠం లింగస్వామి, పొట్లపల్లి సుభాష్, మైల సత్తయ్య, నీలకంఠం నరేష్, లవకుమార్, దుర్గకుమార్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

మర్రిగూడ, ఏప్రిల్ 24: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో సరైన వసతులు కల్పించాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో 34పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ బషీర్, బీఎల్వోలు ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మర్రిగూడ, ఏప్రిల్ 24: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని టీపీసీసీ కో ఆర్డినేటర్ సంధ్యారెడ్డి, మునుగోడు ఇన్‌చార్జి పబ్బు రాజుగౌడ్ అన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాల అమలుపై ఇంటింటా ప్రచారం చేయాలని కోరారు. ఈ నెల 26వ తేదీన మర్రిగూడ మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డితో పాటు ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి రోడ్‌షో ఉంటుందని తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల అధ్యక్షుడు శ్రీరామదాసు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

దేవరకొండ: బీఆర్ఎస్ నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు సీపీఐలో చేరారు. మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందుగుల వీరస్వామితో పాటు పది మంది కార్యకర్తలు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి సమక్షంలో బుధవారం సీపీఐలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ అవలంబిస్తున్న విధానాలు నచ్చక మాతృ సంస్థ అయిన సీపీఐలో చేరినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ, నాయకులు రామస్వామి పాల్గొన్నారు.

కట్టంగూరు: సమాచార హక్కు వికాస సమితి (సహవిస) నకిరేకల్ ని యోజకవర్గ కార్యదర్శిగా కట్టంగూరుకు చెందిన పొడిచేటి హరీష్ నియమి తులయ్యారు. ఈ మేరకు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యరమాద కృ ష్ణారెడ్డి నియామక ఉత్తర్వులు అందజేశారు.

చిట్యాల: సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో పుట్టపర్తి సత్యసాయి బాబా ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సేవాసమితి సభ్యులు మేడిశెట్టి శ్రవణ్‌కుమార్, సత్యనారాయణ, కౌన్సిలర్లు పందిరి గీత, బెల్లి సత్త య్య, కోనేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చండూరు: ఆరు గ్యారెంటీలు అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆ పార్టీ చండూరు మండల, పట్టణ అధ్యక్షులు ముదిగొండ అంజనేయులు, పందుల సత్యం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు బీజేపీ పెద్దపీట వేస్తుంటే జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు, దివాళాకోరు మాటలు మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. కొంతమంది నాయకుల మెప్పు కోసం బహుజన నినాదం మరుగున పడేలా చేస్తున్నారని ఆరోపించారు. గతంలో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు నర్సయ్యగౌడ్ కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ. 9వేల కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో బీజేపీ అభ్యర్థి గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు కోమటి వీరేశం, పిన్నింటి నరేందర్‌రెడ్డి, సముద్రాల వెంకన్న, చెరిపెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● **గట్టుప్పల్:** పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కంప దుర్గయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప అన్నారు. మండలంలోని వెల్మకన్నె, కాశివారిగూడెం గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల వర్గాలు హర్షిస్తున్నాయని, కోట్లాది మంది లబ్ధి పొందారని బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎంపీగా నర్సయ్యగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో నాయకులు బీరప్ప, అంజనేయులు, నాగరాజు, లోగి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ నిస్వార్థంతో ప్రజలకోసం పనిచేసే మచ్చలేని నాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్న ఆయన్ను విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌కు లేదని ఆ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు మాదగోని నరేందర్‌గౌడ్ అన్నారు. ఆయన చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. బేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

చండూరు: చండూరు మునిసిపాలిటీకి చెందిన మద్దోజు రాగవీణ తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిజ్ఞాస సైన్స్ ప్రతిభాపాటవ పోటీల్లో ద్వితీయ బహుమతి పొందింది. రైతులు ఆరబెట్టిన పంటలను ర క్షించుకోవడానికి ఆమె ప్రయోగాత్మకంగా తయారు చేసిన రిమోట్ గొడుగుకు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం లభించింది నల్లగొండ నాగార్జున డిగ్రీ కళాశాలలో అభ్యసిస్తున్న రాగవీణ బృందానికి ఆ కళాశాల భౌతికశాస్త్ర ఉపన్యాసకుడు ఎం.వెంకటరెడ్డి నేతృత్వం వహించారు. ఆరుగురు విద్యార్థులతో కూడిన ఈ బృందం భౌతికశాస్త్ర విభాగంలో ప్రదర్శిం చిన ప్రయోగం అందరినీ ఆకట్టుకుంది.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన మౌలానా నజీర్ ఖాస్మి జమియత్ ఉలేమా ఎ హింద్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడిగా ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎన్నిక చేయడంపై రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం సమాజం విద్య, వైద్య, ఆర్థిక, సామాజిక రంగాల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు సంస్థ తరపున తనవంతు కృషి చేస్తానని అన్నారు.

చండూరు: ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాన చౌరస్తా వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేష్‌యాదవ్, వేణు, కృష్ణారెడ్డి, శేఖర్, బ్రహ్మం, మల్లేష్, సతీష్ కుమార్, శ్రీధర్‌బాబు, వహేష్, వెంకటేశం, సాయి, జానయ్య పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్‌షోలో దొంగల చేతివాటం

● **మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పర్సు తస్కరణ**

తిప్పర్తి, ఏప్రిల్ 21: మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన రోడ్‌షోలో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. కేసీఆర్ మిర్యాలగూడెం నుంచి సూర్యాపేటకు వెళ్తూ తిప్పర్తి మండల కేంద్రంలో 15 నిమిషాల పాటు ఆగారు. ఈ క్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పర్సు, తిప్పర్తి గ్రామానికి చెందిన జాకటి డానియల్, ఏశబోయిన మల్లేష్ మెడలోని తులంన్నర బంగారు చైన్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. వీరితో పాటు రామలింగాలగూడెం గ్రామానికి చెందిన వనపర్తి నాగేశ్వర్‌రావుకు చెందిన రూ. 15 వేల నగదును దోచేశారు. జాకటి డానియల్ అనే వ్యక్తి తిప్పర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.